
# లీడర్

ఇందుకూరి మురళి



గూడూరులోని యూనివర్సల్ మైకా కంపెనీ అంటే, మైకా రంగంలో దేశ విదేశాల్లో గొప్ప పేరున్నది. దీనిలో పనిచేసే వాళ్ళంతా ఏ వదిమందో తప్ప తక్కిన వాళ్ళంతా కూలీలే.

ఆరోజు బట్వాడాలు. దాదాపు నాలుగొందల మంది సీరియస్‌గా వున్నారు. లోపల కొంతమందికి దడుపూ లేకపోలేదు. కావేవు ఏదేదో గుసగుస లాడేదీ, అంతలోనే ఏమీ ఎరగనట్లు పూరుకుంటు న్నంతలో, గుమస్తా లెక్కాపక్కా సరుకొని "పూజారి అరుణమ్మా!" అన్నాడు. ఎక్కడి వారక్కడ గప్ చిప్ అయిపోయారు. అరుణ అనే ఇరవయ్యేళ్ళ అమ్మాయి టేబుల్‌కి దగ్గరగా పోయి నిలబడింది. గుమాస్తా అలవాటు ప్రకారం ఎనిమిది రూపాయలా డెబ్బైఐదు పైసలు టేబులుమీద పెట్టి, వేలిముద్ర కోసం రిజిష్టరు ఆమె ముందుకు తోశాడు. అరుణ చదువుకున్నది. ఎప్పుడూ సంతకమే చేస్తుంది. డబ్బు చేతికి తీసుకోకుండా రిజిష్టరులో ఎంత రాసున్నదో పరిశీలనగా చూసింది. పన్నెండు రూపాయల పావలా వుంది. తర్వాత టేబులుమీదున్న డబ్బులెక్కచూసి "పుస్తకంలో పన్నెండుంపావలా రాసి తక్కువగా యిచ్చారేం?" అనడిగింది. గుమాస్తాకి ఆశ్చర్యం కలిగింది. తన సర్వీసులో ఈ విధంగా అడిగినవాళ్ళు యింతవరకూ లేరు.

"ఎప్పటిలాగే యిచ్చాను. అక్కడ ఎంత రాసుకుంటే నీకెందుకు? ఈరోజేదో కొత్తగా మాట్లాడుతున్నావే!" అని తక్కిన వాళ్ళ ముఖాలకేసి చూచాడు. చాలామంది ముఖాలు పక్కకి తిప్పుకోవటం గమనించాడు.

"కొత్త ఏమీలేదు. ఎంత యిచ్చినట్లు రాస్తున్నారో, అంతా యివ్వండి. రూలు ప్రకారం మాచేత పని చేయించుకుంటున్నప్పుడు కూలి మాత్రం ఆ ప్రకారమే ఎందుకీరు?" అన్నది అరుణ నిష్కర్షగా. ఆలస్యమౌతున్నకొద్దీ గుమాస్తాకి చికాకు కలగసాగింది. అన్ని ఫ్యాక్టరీల్లో సర్వసామాన్యంగా జరిగే ఒక స్వల్ప విషయాన్ని అదొక పెద్ద మోసంగా అంతమంది సమక్షంలో ఒక కూలిమనిషి చిత్రించేటప్పటికి గుమాస్తా అవమానంగా భావించాడు. అందరూ అతని వైపే తీక్షణంగా చూస్తున్నారు. కళ్ళెరజేసి "ఓహో, తమరు రూలు మాట్లాడి లీడర్ కావాలనుకున్నారా! మాట్లాడటం చాలా తేలిక. కాళ్ళావేళ్ళాబడి పనుల్లో చేరి నాలుగు రోజులు కడుపునిండా తిండి దొరికేటప్పటికి మీ కూలోళ్ళకి కళ్ళు నెత్తికెక్కుతాయి ఆ మాట్లు గీట్లు యిక్కడ పనికిరావు. అవన్నీ పున్నదున్నట్లు పాటించాలంటే ఆసామి నెత్తి చేతులు పెట్టుకుని పోవాల్సిందే. నమ్మకమైతే వుండు. లేకుంటే పో" అన్నాడు కటువుగా.

లీడర్ అన్నమాట అరుణకి చాలా ఘాటుగా తగిలింది. "లీడర్లం మే మవుతామా? అక్షలు గుమ్మరించి యింకా మీరు కాగలరు. కష్టంచేసి న్యాయంగా మాకు రావలసింది అడిగినదానికి ఎందుకావిధంగా నోరు పారేసుకుంటారు? మా బాధలు నీకేం తెల్సు? ఎప్పుడయినా అనుభవిస్తుంటే తెలిసేది. ఒకటని, నాలుగనిపించుకోవటం ఏమంత మర్యాదకాదు. మీదేంపోయింది. రెడ్డిగారికి చెప్పండి. ఎంతయితే కూలి యిస్తున్నట్లు రాస్తున్నారో అంతా యిచ్చేదాకా తీసుకోవటంలేదని" అనదలచుకొన్న నాలుగూ దులిపేసి వెనక్కితిరిగివచ్చి తోటికూలీలతో యిలా అన్నది: "ఎనిమిదీ ముక్కాలు చేతిలోపెట్టి పన్నెండుంపావలా యిచ్చినట్లు రాసివ్వమంటున్నాడు. అదేమని అడిగితే ఏమన్నాడో మీరందరూ విన్నారుగదా! రెడ్డిగారు ఈ కంపెనీ పెట్టిన తర్వాత ఎంత సంపాదించిందీ మనకేకాదు వూరంతా తెలుసు. ఎలక్షన్లకనీ, వీటికనీ ఎంతో ఖర్చుపెడుతుంటారు. సొంత కూలోళ్ళకి ముష్టి కూలిడబ్బులివ్వటానికి ఎంత మోసం చేస్తున్నారో చూడండి. ఇప్పుడుండే ధరలకి వీళ్ళిచ్చేది ఏమూలకొస్తది? మనమేమన్నా గొంతెమ్మ కోర్కెలు కోరామా? అందరం కలిసి గట్టిగా అడగందే యిచ్చేటట్లు లేదు. వాళ్ళిచ్చినట్లు తీసుకోవటమా లేదా అనేది ఆలోచించుకొని చెప్పండి" అన్నది. అందరూ శ్రద్ధగా విన్నారు. అరుణ మాటలు వాళ్ళకి బాగా నచ్చినవి. ఒకరికొకరు మాట్లాడుకొని పూర్తిగా యిస్తేగాని తీసుకోమనీ నిర్ణయానికొచ్చి చెప్పేశారు.

ఈ హఠాత్పరిణామానికి గుమాస్తా ఉక్కిరిబిక్కిరైపోయి, ఏం చేయటానికీ పాలుపోలేదు. యజమానికి అప్పటికప్పుడు ఈ విషయం తెలిపే అవకాశంలేదు. ఆయనసలే ముక్కోపి. తనమీద ఎక్కడ విరుచుకపడతాడోనని భయంవేసింది. ఎప్పుడూ మాటకి మాట బదులిచ్చే వాక్చాతుర్యమంతా ఏమయిపోయిందో, నోటమాట రావటమే కష్టమయింది. చెమట కారుస్తూ "రెడ్డిగారితో మాట్లాడి రేపు శలవుకాబట్టి ఎల్లుండి ఏ విషయమూ చెబుతాను. ఇచ్చేదాయన, తీసుకునేది మీరు. మధ్య నాకెందుకు. నా డ్యూటీ నేను చేశాను" అన్నాడు.

అప్పటికే బాగా పొద్దుగూకింది. ఇక గుమాస్తాతో మాట్లాడటం అనవసరమనుకొని ఏదేదో మాట్లాడుకుంటూ ఎవరిళ్ళకి వాళ్ళు వెళ్ళిపోయారు.

* * *

"యూనివర్సల్ మైకా కంపెనీ" యాజమానిని

బట్వాడా యిచ్చేటప్పుడు కూడా వుండాలని మేము అడుగుతున్నాం ! నిజమే బజార్లో ధరలు యిన్నాళ్ళ లాగా లేవు. ప్రతిదీ విపరీతంగా ధర పెరిగిపోయి కొనలేక చస్తూ రూపాయి డబ్బులు అదనంగావస్తే ఏదో ఒక అక్కర గడుస్తుందని అడిగాం." అని అది తూచి అన్నది అరుణ.

అరుణ యిచ్చిన సమాధానం కూలీలకు బాగా నచ్చింది. హరిశ్చంద్రా రెడ్డికి మాత్రం కాస్తమాటిగా తగిలాయి. గుమాస్తాపైపే ధైర్యంగా తలెత్తి మాట్లాటలేని ఈ ఆడంగులు యిట్లాకూడా అడుగు తారని కలలోకూడా అనుకోలేదు. అయినా మాటల్లో తగ్గేరకం కాదు గాబట్టి-

"ఒకరా యిద్దరామ్మా పెచ్చుగా యివ్వటానికి ? ఎంచుమించు నాలుగ్గొందల మందుండారే ? ఈ గుంపుకంతా ఒక్కసారిగా ఆఫీసర్ల కిచ్చినట్లు రూలుప్రకారం యివ్వాలంటే బోర్బించుక పోవ ల్సిందే. ఎక్స్‌పోర్టులన్నీ పడిపోయి, మార్కెట్ ఎంత అధ్వాన్నంగా వుందో వేగేవారికి మాకు తెలుసు. ఎప్పుడూ లేనిది ఈ సమయంలో అడుగు తున్నారంటే విడ్డూరంగా వుంది. ఇది మీకు స్వతహాగా కలిగిన ఆలోచన కాదు. ఎవరో నూరి పోసి నట్లుగా వుంది. నా కంతా తెలుసు. ఒకవేళ పెంచాల్సొస్తే నేనే పెంచుతానుగాని ఒకరడిగితే కాదు పెంచేది. పొండి. పనిలో కెళ్ళండి తర్వాత ఆలోచిద్దాం." అన్నాడు పనిలో కెళ్తారని. కానీ ఒక్కరూ కదల్లేదు. అరుణవైపు చూస్తూ నిలబడి పోయారు.

"ముందు అదేదో తేల్చుకోకుండా పొమ్మేదెక్కడికో" అన్నారు ఎవరో గుంపులోనుండి. రెడ్డిగారికి వినపడ్డా ఎరగనట్లుండిపోయాడు. "మీరు మహరాజులు. తమరు తల్చుకుంటే యిదొక లెక్క కాదు. మీ పేరు తల్చుకుంటారు. దయచేసి మా కోర్కెను మన్నించండి. ఎవరో పురిగొల్పితే అడగటంకాదు - మా దరిద్రమే మాచేత అడిగిస్తున్నది. మాటమాత్రం అన్నారంటేచాలు పనిలోకెళ్తాం" వినయంగా అంది అరుణ.

రెడిగారు విరుచుకు పడ్డారు. "అయితే మీరు చెప్పినదానికి ఒప్పుకుంటేనే నన్నమాట పనిలో కెళ్ళేది ! లేకుంటే లేదు. నామాట మీరు కాదు వినాల్సింది. మీది నేనినాల. వ్యవహారం చాలా దూరం ముదిరిందే! ఇన్నేళ్ళుగా నా వుప్పూ-పులుసు తిని బతుకుతూ నన్నే ఎగతాయిస్తారా ? నా మాట కాదని మీరిపోయేవాళ్ళంతా తక్షణం యిక్కడి నుండి వెళ్ళిపోండి. ఎవరితో చెప్పుకుంటారో చెప్పుకోండి," కటువుగా అనేసి చరచరా ఆఫీసు రూంలోకి పోయాడు. అరుణకి పట్టుదల అధికమైంది. కూలీలవైపు తిరిగి ...

"మనమంటే వాళ్ళకి అసలు లెక్కేవున్నట్లు లేదు. ఇన్నేళ్ళుగా యిక్కడ పనిచేస్తుంటే ఎంత చులకనో చూడండి! కష్టాలెటూ తప్పవు. వాళ్ళకి జరిగిన మాత్రం మనకెందుకు జరగదో చూద్దాం." అని ప్రశ్నార్థకంగా అందరివైపూ చూచింది.

'బయటి కెళ్ళండి' అన్న రెడ్డిగారి మాటలకి చాలా మందికి ఒక్కసారిగా రోషమొచ్చింది.

"ఆడోళ్ళకి నోరు లేదని ఒకటీ ముక్కాలుగా చేయించుకోవచ్చు ననుకుంటున్నారు."

"అందరూ బయటకెళ్తే అయనొక్కడూ యిక్కడ కూర్చొని ఏంచేస్తాడో ?"




"ఇంతదూరమొచ్చిం తర్వాత తగ్గేదానికిలేదు. కానీండొసే. యింటికాడ దుగ్గుడిళ్లు బిడ్డ కున్నా రూపాయడబ్బులు తెచ్చుకోలేకపోము." అంటూ మనిషికో వ్యాఖ్యానం చేశారు. పనిలోకి పోవటానికి ఎవరికీ మనస్కరించలేదు. ఇది గమనించే అరుణ మళ్ళీ యిలా అన్నది :

"డబ్బున్నవాళ్ళ బుద్ధులే అంత. ఎంత గడించినా తృప్తి వుండదు. పాషాణపు మనుషులు. తోటిమనుషులు ఎంతబాధపడతారో బొత్తిగా అర్థం చేసుకోరు. వాళ్ళ లాభాల సంగతే వాళ్ళు చూసు కుంటారు. వాళ్ళ దయాదాక్షిణ్యాల కోసం మనం లొట్టలేసుకుంటే యికమనం బతక బళ్ళేదు. మన సత్తాఏమిటో కాస్త రుచిచూపి మనంకూడా మానాభిమానాలున్న మనుషులని రుజువు చెయ్యాలి. మహా పోతే ఈ పని పోతుంది. ఎక్కడయినా కష్టం చెయ్యాల్సిందే. చాలీ చాలని కూలితో ఎల్లకాలం నికృష్టంగా జీవించటంకంటే పదిమందికోసం పని పోగొట్టుకున్నట్లు పేరయినా నిలుస్తుంది. అన్నిటికీ అలవాటుపడే వుండాం. పదండి, వెళ్దాం" అన్నది. వెంటనే వెలుపల కొచ్చేశారు. భాస్కరరావు ఏం జరుగుతుందో తెలుసుకోవాలనే వుద్దేశ్యంతోకాబోలు కొంతదూరంలో నిలబడి వుంటే, అందరూ అక్కడికి చేరుకున్నారు. ఏం జరిగిందీ ఆయనకి చెప్పు కున్నారు. భాస్కరరావుకి ఆగ్రహం వచ్చింది. అయినా సంబాళించుకొని ...

"అంత తేలిగ్గా అంగీకరిస్తారా వాళ్లు ? యజమాన్య వర్గస్వభావమే అటువంటిది. లెక్కప్రకారం యివ్వకుండా ఎట్ల తప్పించుకుంటారో చూద్దాం. మీరు ఈ మాటమీదనే వుండండి. వాళ్ళంతట వాళ్ళే పనిలోనుండి వెళ్ళగొట్టారు కాబట్టి దీని వివరాలు యింకా బాగా తెల్సుకుంటాను. ఏదయినా జరిగితే నాకు వెంటనే తెలియపర్చండి. మీరు వెళ్ళొచ్చు" అని చెప్పి పంపేశాడు.

హరిశ్చంద్రా రెడ్డి ఆ సందర్భంలో అప్పుడు అక్కడ అట్లాఅన్నాడేగాని, కూలీలందరూ కంపెనీ వదిలేసి వెళ్ళిన తర్వాత ముచ్చెమటలు కారసాగినయి. తన మాటలతో కూడా ఎక్కడివాళ్ళక్కడ పనిలో కెళ్తారు గదా అనుకుంటే అలా జరగలేదు. సమస్య జటిలంగాతయారైంది. ఒప్పందంప్రకారం సకాలంలో విదేశాలకు సరుకు పంపకపోతే కలిగే నష్టం అపారం. కొత్త కూలీలతో పని పూర్తిచేద్దామంటే అది జరిగేదికాదు. ఎలాగయినా వీళ్ళచేతనే చేయించుకోవాలి. లెక్కప్రకారం కూలి చెల్లించినా పెద్దమొత్తమే మీకాదు. కానీ ప్రస్టేజి దెబ్బతింటుంది. వెధవ కూలీలకు- అందునా ఆడవాళ్ళకు తలొంచటమా ! ఇది బొత్తిగా మింగుడు పడలేదు, కాసేపు అటూ యిటూ తిరుగుతూ ఈ ఆలోచనలనుండి తేరుకొని ఫోన్‌లో ఎవరెవరితోనో మాట్లాడి సలహా పడ్డాడు. అందరూ కాకపోయినా ఒక వందమంది నయినా కనీసం లొంగదీసుకోవాలనే నిర్ణయానికొచ్చి గుమాస్తాలతో ఎవరెవరిపేర్లో చెప్పి తనను కల్సుకునే ఏర్పాటు చేయమని బోజనానికెళ్ళాడు.

రెడ్డిగారు భోంచేసి తిరిగి ఆఫీసులోకొచ్చే లోపల వాళ్ళు వచ్చేశారు. అందరూ శ్రీమంతులు

పలుకుబడివుందో నీకు తెలుసుగా. అంతగా అయితే నేను సిఫార్సు చేస్తాలే. లీడరన్న తర్వాత ఏదోచ్చినా పడాలి. నాబోటి సాధారణ మనుషులు వుండబట్టలేక ఏదయినా అన్నా మెదలకుండా వుండిపోవాల్సిందే. ఇంకొకసారి బదులు పలికావంటే పోటీ రాగలను. జాగ్రత్త" అని భాస్కరరావు అక్కడున్నాడనే విషయం గుర్తుకొచ్చి ఈ మాటలు విన్నాడేమోనని నాలుక కరుచుకుంది.

తర్వాత కొంతసేపు యజమాని తరపు మనుషులు కార్మికుల్ని కలుసుకున్న తదనంతరం పరిస్థితిని గురించి చర్చించిన మీదట భాస్కరరావు వెళ్ళిపోయాడు.

నాలుగు రోజులు గడిచిపోయినవి. యజమానుల ఎత్తులు ఏవీ పారలేదు. పట్టుమని పదిమంది కూడా డబ్బుకి దాసోహం కాలేదు. భాస్కరరావు బుద్ధి చాతుర్యం అరుణ యొక్క వ్యక్తిత్వం కార్మికుల్లో బాగా పని చేసినవి. హరిశ్చంద్రారెడ్డి నిరీక్షించి నిరీక్షించి కళ్ళు కాయలు కాసినవి. ఎంతో వ్యయ ప్రయాసలతో విదేశాలకు స్వయంగా వెళ్ళి సంపాదించుకున్న ఆర్డర్ల విషయం తలచుకుంటే తేళ్ళూ, జెర్రులు ప్రాకినట్లయేది. మత్తుకాస్తా వదిలిపోయింది. కాస్త విచక్షణ చూపి వుండాల్సిందని వాపోయే పరిస్థితి ఏర్పడింది. ప్రస్టేజి తర్వాత చూచుకోవచ్చు ముందు పని జరిగితే చాలుననే కొడికొచ్చి మరుసటి రోజు కూలీలు పనుల్లోకొచ్చేటట్లు చేయమని మేనేజర్ల కాజ్ఞాపించాడు. దీనర్థం కార్మికుల కోర్కెలకు అంగీకరించటమేనని మేనేజర్లు గ్రహించారు.

ఉదయం ఏడున్నరకల్లా ఫ్యాక్టరీ కాంపౌండు కార్మికులతో కిటకిటలాడిపోయింది. దీ బూచుమంటున్న ఫ్యాక్టరీ వీరిరాకతో కళకళ లాడినట్లనిపించింది రెడ్డిగారికి. డబ్బు అధికారం లేకున్నా లేబర్ అంతా ఒక్కటి అయితే ఒక మహాశక్తిలా తయారవుతారని మొట్టమొదటసారిగా గుర్తించాడు. అతనికి ఇటువంటి వ్యవహారాలు బొత్తిగా కొత్త.

"మీ పంతమే నెగ్గిచ్చుకున్నారు. పనుల వత్తిడి వల్ల దీనిని గురించి సరిగా ఆలోచించే వ్యవధి లేక మేనేజర్లు గుమాస్తాల సలహాలు విని యింతకాడికొచ్చింది. మన కంపెనీలో యిక ఎప్పుడూ ఇలా జరగటానికి వీలులేదు. కూలీలు పచ్చగా వుండి నలుగురూ నాలుగుచేతు లేస్తేనేగా మేం పెద్దవాళ్ళ మయ్యేది. యథాప్రకారం చక్కగా మీపని మీరు చేసుకోండి. దీనిని యింతటితో మర్చిపోండి." అని గుమాస్తావైపు చూచి "ఈ దఫాకి నా చేతులమీదుగా బట్వాడా యివ్వాలనివుంది. చాలారోజులైంది యిచ్చి" అన్నాడు.

గుమాస్తా అక్కడికక్కడే బట్వాడా యిచ్చే ఏర్పాటు సిద్ధం చేశాడు. "మొదట మీ లీడర్ని వచ్చి తీసుకోమనండి" అంటూ అరుణవైపు చూశాడు. అరుణవచ్చి ఎదురుగా నిలబడింది.

"మొత్తంమీద బలే లీడర్ని వెతికి పట్టారు. ఇంతకాలంగా చూస్తున్నాను. ఇటువంటి నిప్పులాంటి దాన్ని ఎక్కడా చూడలేదు. ఇకముందు ఏదయినా గొడవలుంటే ముందు నాతో మాట్లాడుతుండండి. నన్నూ నా వ్యాపారాన్ని వీధులలో మాత్రం పెట్టకండి" అన్నాడు డబ్బు చేతికిస్తూ. అరుణ ఏదో అనాలనుకుంది కాని అనలేకపోయింది

అదనంగా పొందింది పెద్దమొత్తం కాకపోయినా కార్మికులకు కలిగిన ఆనందం వర్ణనాతీతం. అల్ప సంతోషులు. ఆరోజంతా పని దొంగలదోలి బట్వాడా డబ్బుని ఎవరెవరికివ్వాల ఏ విధంగా ఖర్చు చేయాల్సింది వగైరా మాటలతోనే సాయంత్రందాకా సరిపుచ్చారు.

సాయంకాలం ఫ్యాక్టరీ వదిలిన తర్వాత కూలీలంతా భాస్కరరావు యింటికి వచ్చారు. పట్టరాని సంతోషంతో తమకు కలిగిన విజయాన్ని గురించి చెప్పుకున్నారు. వారి ఆనందంచూచి భాస్కరరావుకి ఆశ్చర్యం వేసింది. కొంతసేపైన తర్వాత వాళ్ళనుద్దేశించి యిలా అన్నాడు :

"ఆడవాళ్ళయినా దృఢంగానిలిచి పట్టణ కార్మిక వర్గానికి గొప్ప కీర్తి తెచ్చారు.

"ఇప్పటికిదొక ఘనవిజయమైనప్పటికీ, ఇంతటితో మీ కష్టాలన్నీ తొలగిపోయినట్లు అనుకోకూడదు. ఇక్కడినుండి యజమానులు బాగా పట్టి చూస్తారు. మీరెంతో మెళుకువగా వుండాలి. కష్టజీవులు తాము సృష్టిస్తున్న సంపదమీద హక్కును పొందగల్గినంత వరకు ఈ జీవితాలిలా గడుస్తూ పోవలసిందే. కనీస కోర్కెల కొకవైపు ప్రయత్నిస్తూనే శాశ్వత పరిష్కారానికి గట్టి కృషి చేస్తూ వుండాలి. అందుచేత మీరూ సంఘంగా ఏర్పడి భారతకార్మిక వర్గంలో సమైక్యమై, సమాజంలోని యావత్ప్రజలకూ సుఖమయ జీవితాన్ని ప్రసాదించే కష్టజీవుల రాజ్యస్థాపనకోసం-వారు జరిపే పోరాటంలో పాల్గొనాలి. ఫ్యాక్టరీలో యజమానులతో ఏర్పడే తగాదాలను ఎప్పటికప్పుడు ఈ సంఘం ద్వారా పరిష్కరించుకుంటూ వుండొచ్చు. కార్మిక సంఘాలనేవి లేకుండా కార్మికులకు అస్థిత్వమే లేదు. అనుభవంమీద ఈ మాట చెబుతున్నాను. కనుక ఈ శుభసమయంలోనే మీరూ సంఘానికి అంకురార్పణ చేశారంటే చాలా సంతోషిస్తాను."

ఎవ్వరూ కాదనలేకపోయారు. వెంటనే లోపలికెళ్ళి సభ్యత్వ పుస్తకాలు చేతిలో పట్టుకొని తిరిగివచ్చి "తాత్కాలికంగా మీలో ఎవర్నయినా పెద్దగా అనుకుంటే ఆమె చేతికి ఈ పుస్తకాలిస్తాను. సభ్యత్వం చేర్పటం పూర్తయిన మీదట కొత్త కార్యవర్గాన్నెన్నుకోవచ్చు" అన్నాడు.

ఈ మాటతోకూడా సరోజ అరుణను ముందుకు నెట్టి చూపుతూ "మాకంతా పెద్దగాని, లీడరుగాని అన్నీ యీమే. రెడ్డిగారంతటివాడే వొప్పుకొని రిజిష్టర్ చేసేశాడు" అని అందరికీ వినిపించేటట్లు అన్నది. అరుణకి చచ్చినంత సిగ్గేసి వీపుమీద గట్టిగా చరిచింది ! అరుణ దెబ్బతోకూడా చురుకు పుట్టిన సరోజ "లీడర్ అరుణమ్మగారికి" అని పెద్ద దీర్ఘం తీసింది. "జే" "జే" అంటూ అందుకున్నారు అక్కడున్నవాళ్ళంతా ఒక్కసారిగా.

★

# తెలిసినవిషయం తెలియనివివరం

## చెస్ (చదరంగం)

ఈ చెస్ మొదట్లో పారశీకదేశంలో ప్రారంభమైందంటారు. 'చెస్' అనేమాట 'షా' అనే రాజును గురించి తెలియజేసే పర్యాయపదమని. 'చెక్‌మేట్' అనేమాట 'షామత్' (రాజు పతనమయ్యాడు) అనే మాటకు పర్యాయపదంగా వచ్చి వుండాలి. అయితే భారతదేశంలో 6,000 సంవత్సరాలకు పూర్వమే దీనిని ఆడివుండాలి. దీనికి చరిత్రలు, పురాణాల నిర్ధారణలున్నాయి. దీన్ని సంస్కృత భాషలో చదరంగం (నాలుగు భాగాలుకలది) అంటూ పిలుస్తారు.

పారశీక దేశంలో దీన్ని 'షత్రంజ్' అంటారు. ఇది చదరంగం అనే పేరైవుండొచ్చు. భారతదేశంనుండి పారశీక దేశానికి, ఇక్కడనుండి అరేబియాకు ఇది వ్యాపించి వుండొచ్చు. 11 వ శతాబ్దంలో ఈ 'చెస్' యూరోపా దేశానికి కూడ వ్యాపించింది.

చెస్‌లోని పావులకు బదులుగా మనుష్యులనే నిలిపి, తోటలో పెద్దచదరంగం యేర్పాటుచేసి మొగలాయి చక్రవర్తులు ఆటను ఆడారు. ఇప్పటికీ బ్రిటన్‌లో ఉత్సవ కాలాల్లో ఈ పద్ధతిని అవలంబిస్తున్నారు. ఇంకో విధంగా చెస్ పందెం నడిచినప్పుడు తక్కినవారు చూడటానికి గదులలో పావులను నడిపినప్పుడు అందరికీ తెలిసే విధంగా బల్లను వేస్తున్నారు.

చెస్ ఆటకు నూటిలెక్క ఏదిలేదు. కొన్ని సమయాలలో ప్రపంచ పోటీలలో 'నాట్' లెక్కలలో ఆడబడుతూ వుంటుంది. ఇప్పుడు చదరంగంలో ప్రపంచ ఛాంపియన్ రష్యాలో వున్నాడు.

చెస్ నిపుణులు కన్నులు కట్టుకొని ఆడటం కూడా వుంది. అంటే-బోర్డు వున్న స్థలం తెలియకుండా చాటుగా కూర్చుండి, పావులు వుండే— స్థలాన్ని మనస్సులోనే వూహించుకొని పావులను నడపటానికి ఉత్తర్వు లిస్తూ వుంటారు. వారు బల్లను చూడకుండానే ఆడి, విజయాన్ని కూడా సాధిస్తారు. దీనికి 'బ్లయిండు చెస్' అని పేరు.

ముందు ఆలోచన, లోతుగా గమనించటం, హెచ్చరికయైన స్వభావం మొదలగు సామర్థ్యమును పెంచటానికి యీ ఆట ఉపయోగపడుతుంది. అందుచేత సూక్ష్మబుద్ధిని పెంచే కళగాకూడా దీన్ని శ్లాఘించవలసి వుంటుంది.

సాక్షి